

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

# ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 01-06-2026 | పేజీలు :08


## చదరంగంపై ఆసక్తిని పెంచుకొని రాణించాలి

సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర)



చదరంగంపై ఆసక్తిని పెంచుకొని ఉన్నతంగా రాణించాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గందూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తితిదే కల్యాణ మండలంలో ఆదివారం జరిగిన ఉమ్మడి నల్గొండ స్థాయి అండర్ 9,15,బాల,బాలికలచెస్ పోటీలను వారు ప్రారంభించిమాట్లాడారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. చెస్ క్రీడలు మానసిక ధారుఢ్య ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను త్వరలో హైదరాబాదులో జరిగే చెస్ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా సిసి ఎస్ ఎస్ ఐ అనిల్ రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి కుమార్, కోచ్ కొండా నరసింహారావు, ఆర్బిటర్ ఖాసిం, అమర్నాథ్,పాల్గొన్నారు.

## పొగాకు,సిగరెట్,తంబాకుకు యువత దూరంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి.వెంకటరమణ



సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర)

పొగాకు,సిగరెట్, తంబాకుకు యువత దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెండెం వెంకటరమణ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలకు పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత పొగాకు, సిగరెట్, తంబాకు వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పొగాకును కొంతమంది ఔషధంగా భావించి వివిధ రకాలుగా ఉపయోగిస్తారని, అయితే దాని విని యోగం అలవాటుగా మారితే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుం దని పేర్కొన్నారు.పొగాకు వినియోగం (మిగతావార్త 2వ పేజీలో )

## అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర):



ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తే ఎప్పటికీ తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ అధికారి వద్దే శ్యామ్ సుందర్ రెడ్డి పదవి విరమణ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా గ్రంథాలయ అధికారిగా వృత్తిలో క్రమశిక్షణ, పట్టుదల,సత్ ప్రవర్తన కలిగి, అంకితభావంతో తమ వృత్తిని సజావుగాకొనసాగించారని తెలిపారు. నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందాడని కొనియాడారు. సూర్యాపేట గ్రంథాలయంలో ఉద్యోగం చేస్తూ రాష్ట్ర ఉత్తమ గ్రంథాలయ అధికారి గ్రహీత అవార్డు అందుకున్నారు. నేడు పదవి విరమణ చేయడం అందరికీ బాధాకరంగానే ఉన్నప్పటికీ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ (మిగతావార్త 2వ పేజీలో )

## అత్యంత నిర్లక్ష్యపూర్వకంగా యూజీడీ పనులు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### పనుల జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం..



సూర్యాపేట మే 31:(విజన్ ఆంధ్ర)

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ పనుల నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ప్రజారోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు మరియు కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో కె.ఎన్.ఆర్ కన్స్ట్రక్షన్ లిమిటెడ్ సంస్థ చేపడుతున్న పనుల పురోగతిని ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణంలో యూజీడీ పనులు అత్యంత నిర్లక్ష్యపూర్వకంగా సాగుతున్నాయని మండిపడ్డారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు, మ్యాన్‌హోల్‌ల నిర్మాణం కోసం రోడ్లను తవ్వేసి, నెలల తరబడి వాటికి సిమెంట్ కాంక్రీట్ పనులు చేయకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల సాధారణ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్‌కు పెద్ద ఎత్తున అంతరాయం కలుగుతోందని గుర్తుచేశారు. పైపులైన్లు, మ్యాన్ హోల్‌ల నిర్మాణం పూర్తయిన వెంటనే తవ్విన గోతులను పూడ్చకపోవడం ముమ్మాటికీ నిర్లక్ష్యమేనని తవ్వకాల సమయంలో దెబ్బతిన్న తాగునీటి పైపులైన్లు, ఇతర ప్రజా వినియోగ సదుపాయాలను సకాలంలో పునరుద్ధరించకపోవడం వల్ల ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారుపనుల్లో వేగం పెంచడంతో పాటు ప్రజల ఇబ్బందులను తక్షణమే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. యూజీడీ పనులు చేపట్టిన అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్ల పునరుద్ధరణకు సంబంధించి రోడ్డు వారీగా వివరాలు,టైం లైన్ తో యాక్షన్ ప్లాన్‌ను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ, కాంట్రాక్ట్ ఏజెన్సీ సమన్వయంతో పనిచేసి, దెబ్బతిన్న మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని, మున్సిపల్ అధికారులు కూడా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నల్గొండ ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, ప్రజారోగ్య శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు అనిల్ కుమార్, రమాదేవి, కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ టాపర్‌కు ఎమ్మెల్సీ అభినందనలు

దామరచర్ల, మే 31 ( విజన్ ఆంధ్ర)



గురుకులాల స్థాయి లో ఇంటర్ లో అత్యధిక మార్కులను సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచిన దామరచర్ల మండలానికి చెందిన అస్మా బేగం ను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామరచర్ల గ్రామానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరచడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు , ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది పులిమామిడి బాలకృష్ణ రెడ్డికి ఘన సన్మానం

భువనగిరి, మే 31(విజన్ ఆంధ్ర):



పీడీ యాక్ట్ అనుభవించిన తొలిదశ ఉద్యమకారుడు పులిమామిడి బాలకృష్ణారెడ్డి అడ్వకేట్ ని స్ఫూర్తిగా తీసుకోవాలనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల గురుగుల రఘుబాబు అన్నారు. ప్రభుత్వం తొలి దశ మరియు మలిదశ ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు పూస శ్రీనివాస్ మాట్లాడుతూ పులి మామిడి బాల కృష్ణ రెడ్డిని సన్మానించడం తమ అదృష్టమని తెలిపారు. ఆనాటి ఉద్యమంలో ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా ఉండి తెలంగాణ ఉద్యమాన్ని నిర్వహించి పిడి యాక్ట్ ను కూడా అనుభవించి మరియు మలిదశ ఉద్యమంలో కూడా ఎంతోమందికి ఉద్యమంలో భాగంగా నిర్వహించిన భువనగిరి సభ ద్వారా ఎంతోమందికి ఉద్యమకారుల స్ఫూర్తిని అందించి, తెలంగాణ ఆకాంక్షను అందుకునే వరకు వివిధ రూపాలలో వారి ఉద్యమ సేవలను ఉద్యమకారులకు అందించి ,వారి ఉద్యమ స్ఫూర్తిని చాటుకున్నారు. అలాంటి మహోన్నత ఉద్యమకారులను ఈనాడు ప్రభుత్వం గుర్తించి గౌరవించాల్సిన బాధ్యతను విస్మరించకుండా తొలి మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించడంలో అలసత్వం ప్రదర్శించకుండా, ఉద్యమకారులను గుర్తించి గౌరవించడం ప్రధాన కర్తవ్యం గా ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల సంగం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సహాధ్యక్షులు కొడిమాల కృష్ణ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల గురు గుల రఘు బాబు పాల్గొన్నారు.

## బట్టుపల్లి శ్రీనివాస్ వర్ధంతిని జయప్రదం చేయాలి

భువనగిరి, మే 31(విజన్ ఆంధ్ర):



జూన్ 1న సింగన్నగూడెం చౌరస్తా స్తూపం వద్ద బట్టుపల్లి శ్రీనివాస్ 15వ వర్ధంతిని జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూనిరుపేదల ప్రజల కోసం ఇళ్లస్థలాలు, పెన్షన్లు ,పేదల అవసరాల కోసం అందుబాటులో ఉండి పేదల కోసం పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన బట్టిపెల్లి శ్రీనివాస్ 15వ వర్ధంతిని పార్టీ సభ్యులు మాజీ కామ్రేడ్స్ ,వారి స్నేహితులు ,700 సర్వే నెంబర్ ఇండ్ల స్థలాల బాధితులు ,అదేవిధంగా సింగన్నగూడెం కాలనీ, ఇందిరమ్మ కాలనీ నిరుపేదలందరూ పాల్గొని స్థూపం వద్దకు వచ్చి బట్టుపల్లి శ్రీనివాస్ కు జోహార్లు అర్పించాలని పట్టణ కమిటీ పిలుపునిచ్చినది. ఈ సమావేశంలో గంధ మల్ల మాతయ్య ,వనం రాజు, కల్లూరి నాగమణి ,బర్ల వెంకటేష్ పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటికి ఎంపికైన నాగార్జున విద్యార్థిని నోముల శ్రీనిత

నూతనకల్, మే 31 (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నోముల శ్రీనిత శనివారం రాత్రి విడుదల చేసిన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో మహ బూబ్ నగర్ ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట్ గౌడ్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం విద్యార్థిని ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థిని తల్లిదండ్రులు నోముల మహేశ్వర్ రావు,తేజస్విని లు ఇంతటి విజయాన్ని సాధించడానికి కావలసిన విజ్ఞానాన్ని అందించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో డివిజన్ టాపర్ గా నిలవడంతో పాటు శనివారం విడుదల చేసిన ట్రిబుల్ ఐటీ కి శ్రీనిత ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోరు పనులు ప్రారంభించిన చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి

భువనగిరి, మే 31(విజన్ ఆంధ్ర):



30వ వార్డు పహడినగర్ లో తాగునీటి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ బోరు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో, కౌన్సిలర్ ఎండి. లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ "వార్డులో నీటి కొరత తీర్చేందుకు బోరు వేశామని. ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. వార్డ్ కౌన్సిలర్ లయిక్ అహ్మద్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టి లో ఉంచుకొని బోరు వేయించినందుకు శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మున్సిపల్ చైర్పర్సన్,వైస్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ డి ఈ ఈకి వార్డ్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపార 30ఫీట్లకే మంచినీరు రావడంపై కౌన్సిలర్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అహ్మద్, ఎండి. జబ్బర్,రామాచారి అహ్మద్ బబ్బు, ఎండి. బషీర్,మహబూబ్, మన్సూర్, సల్మాన్ ఖాన్, జహంగీర్,సుల్తాన, ఎండి. అరిఫ్, స్థానికులు, వార్డ్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బీబీనగర్, మే 31 (విజన్ ఆంధ్ర)



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి నివాసంలో కలిసిన గూడూరు గ్రామ గ్రామ నాయకులు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు ఎమ్మెల్యేకి వివరించి వాటి పరిష్కారానికి కోసం అభ్యర్థన చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్. ఉప సర్పంచ్ జానా సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుశంగల దశరథ,వనం ఆనంద్ గౌడ్,గొట్టేముక్కుల అశోక్ చారి,అంకర్ల అశోక్,ముప్కే జైపాల్ రెడ్డి,వనం శ్రీశైలం గౌడ్, వనం సురేష్ గౌడ్, బింగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు,సిగరెట్, తంబాకుకు యువత దూరంగా ఉండాలి

వల్ల నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ వో, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్, అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆఫీసర్ డాక్టర్ అమూల్య, టీబి జిల్లా నోడల్ అధికారి పాపిరెడ్డి, సిహెచ్ఓ శ్రీనివాసరాజు, జిల్లా డెమో ఆఫీసర్ సంజీవరెడ్డి, ఎన్ బీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి, సూపర్వైజర్ జానకమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు..

సహజమని వారి భావి జీవితం సమాజసేవలో కొనసాగుతూ గడిచిపోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాలమ్మ, మనోజ్ కుమార్, రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు వేణుగోపాలచార్యులు,శ్రవణ్ కుమార్,రుకోధర్,రిటైర్డ్ ఉద్యోగులు సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, రంగారావు కృష్ణారెడ్డి,యాదగిరి రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల ఐక్యతను బలోపేతం చేద్దాం -బుట్టెంగారి మాధవరెడ్డి

భువనగిరి మే 31(విజన్ ఆంధ్ర):



రెడ్డి జాగృతి ,రెడ్ల ఐక్యత, రెడ్ల అభ్యున్నతి,రెడ్ల సమాజం యొక్క ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ రెడ్డి జాగృతి అని అన్నారు. సమాజంలో విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాలు, యువత ప్రోత్సాహం, నాయకత్వ వికాసం వంటి అంశాలలో ముందుండి సేవలందించడం మా లక్ష్యం. మా నినాదం:"ఒక్కటే లక్ష్యం – – రెడ్ల ఐక్యత, రెడ్ల అభ్యున్నతి"అని తెలిపారు. ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం వరకు ఐక్యతను పెంపొందిస్తూ, యువతను సమాజ సేవ వైపు నడిపిస్తూ, విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తోంది రెడ్డి జాగృతి అని అన్నారు. రండి చేతులు కలుపుదాం!రెడ్ల ఐక్యతను బలోపేతం చేద్దాం!!రెడ్ల అభ్యున్నతికి కలిసి పనిచేద్దాం!!రెడ్ల ఆత్మగౌరవం మా ఉద్యమం,రెడ్ల సంక్షేమం మా లక్ష్యం రెడ్ల భవిష్యత్తు మా బాధ్యత అని అన్నారు.

## వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం

కేతేపల్లి, మే 31 (విజన్ ఆంధ్ర):



కేతేపల్లిమండల కేంద్రంలో నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం చొరవతో కేతపల్లి గ్రామంలో డిసిఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని విజయవంతంగా చివరి వడ్ల గింజ వరకు కొనుగోలు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలుపుతూ నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి కేతేపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బీరం జాన్ రెడ్డి,ఉప సర్పంచ్ ఎర్రబోయిన సతీష్ యాదవ్ డిసిఎంఎస్ సెంటర్ ఇంచార్జీ కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేసిన కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

**భువనగిరి, మే 31(విజన్ ఆంధ్ర):**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు .ఆదివారం రోజున టీ జె ఏ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు.ఇప్పటివరకు జిల్లా లో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం చాలా దారుణమని అన్నారు. జిల్లా కేంద్రం మరియు వివిధ మండల జర్నలిస్టుల సమస్యలను వివరించడానికి ఒక వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే,అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్,రెహమాన్,జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్,సభ్యులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మహిళ భవనానికి శంకుస్థాపన

**బీబీనగర్, మే 31 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ మండల కేంద్రంలోని నెమరగోముల గ్రామంలో ఈ రోజు నుతన మహిళా భవనంకు భూమిపూజా చేశారు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు కేవలం మహిళా సంఘం లోనే కాకుండా రాజకీయ విద్య ఉద్యోగ రంగాలలో ముందుకు రావాలని దేశ భవిష్యత్ మహిళల వల్లనే మార్పు వస్తుందని భావిస్తూ మండల మహిళలందరికీ కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ,ఉపసర్పంచ్ పాలకూర సాయి కుమార్,మహిళా సంఘాల నాయకురాలు తాజా మాజీ వార్డ్ మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెసిబి ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం,మే 31 విజన్ ఆంధ్ర:**




నారాయణపురం మండల జెసిబి ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.అధ్యక్షుడిగా పాలకూర్ల సతీష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మన్నె చిత్రసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోన్ రెడ్డి నర్సింహ,కోశాధికారిగా కరంటోత్ రమేష్,సహాయక కార్యదర్శిగా బాజా అంజయ్య ఎన్నికయ్యారు.అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా మల్లేపల్లి రాజ్ రెడ్డి, సూర్కంటి రంగా రెడ్డి, గుర్రం రమేష్, వి. హనుమంతు, ఎం.మహేష్, పట్నం బాలకృష్ణ, ఈసం శేఖర్, ఈ. హరి కృష్ణ, ఎడ్ల లింగాస్వామి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అసోసియేషన్ సభ్యులు అభినందించి, మండలంలోని జెసిబి యజమానుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని అసోసియేషన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

## చెర్వుగట్టు లో ఘనంగా మాస కళ్యాణం

**నార్కట్ పల్లి, మే 30 (విజన్ ఆంధ్ర):**



జిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి, అమ్మ వార్ల కళ్యాణం నిర్వహించారు. ఆదివారం పున్నమిని పునస్కరించుకొని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతులూరి రామలింగేశ్వర శర్మ ఘనంగా,కన్నుల పండుగగా మాస కళ్యాణం నిర్వహిం చారు ఈ కళ్యాణంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లకు కళ్యాణం చేయించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయినారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ వర్మ సేవలు అభినందనీయం

**పెన్ పహాడ్, మే 31 (విజన్ ఆంధ్ర):**



తండ్రి జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి, వృద్ధులకు అండగా నిలిచిన పెన్‌పహాడ్ మండల ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నాని సందీప్ వర్మ సేవా నిరతిని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. పిన్నా ని సందీప్ వర్మ తండ్రి పిన్నాని యల్లయ్య మూడవ వర్ధంతిని పురస్కరించుకుని దురాజ్‌పల్లి లోని వివేకానంద వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, సామాజిక బాధ్యతతో వృద్ధుల ఆకలి తీర్చడానికి ముందుకు వచ్చిన యువ నాయకుడు సందీప్ వర్మను అభినందించారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సజీవంగా ఉంచడం యువత కు ఆదర్శనీయమని ఆయన కొనియాడారు.అనంతరం ఆశ్రమం లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్, వృద్ధులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు పిన్నని సైదులు, పెద్దపోలు సునీల్ గౌడ్, ఆశ్రమ ట్రస్ట్ చైర్మన్ సవరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఐఐటీ బాసరలో సీటు సాధించిన విద్యార్థిని జశ్విత శ్రీ..

**సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేట పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లోఉన్న మోంటిస్సోరిహైస్కూల్ విద్యార్థిని బి. జశ్విత శ్రీ ఇటీవల ప్రకటించిన ఐఐటీ బాసర (ఆర్జీయూకేటీ) ప్రవేశ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి, సుజిత విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. జశ్విత శ్రీ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఈ విజయాన్ని సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తున్న ఫలితంగానే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.అనంతరం జశ్విత శ్రీకి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు జశ్విత శ్రీని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ కళ్యాణ మహోత్సవ వేడుకలు

**మోతె, మే 31 విజన్ ఆంధ్ర**



మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ తల్లి, ఎల్లమ్మ తల్లికి, వనమైసమ్మ తల్లికి బోనాల పండుగ కళ్యాణ మహోత్సవం గ్రామ భక్తులందరూ ఘనంగా గడిచిన మూడు రోజులుగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.. ఈ కార్యక్రమం లో ఉర్లుగొండ గ్రామ సర్పంచ్ మొక్క వెంకన్న గౌడ్ సతీ సమేతంగా పాల్గొని గ్రామ ప్రజల కోసం గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సంక్షేమం కోసం గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజలు పూజ నిర్వహించి శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామివారిని వేడుకున్నారు. ఉర్లుగొండ గ్రామ గౌడ కుల పెద్దలు ముఖ్యులు మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ మాజీ వార్డు మెంబర్లు ప్రస్తుత పాలక కార్యవర్గం భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ గౌడ కుల భక్తులు శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి మాల ధరించిన స్వాములు కళాబృందం ఆడబిడ్డలు భక్తులు అందరూ కలిసి మంగళహారతులతో భక్తిశ్రద్ధలతో జెట్టి పూజాలచే గ్రామ బొడ్రాయి ఆంజనేయస్వామి గట్టు మైసమ్మ దేవాలయం నుండి శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి గుడి వరకు డప్పు చప్పులతో దేవాలయం వరకు చేరుకొని అంగరంగ వైభవముగా శ్రీ కంఠమహేశ్వర స్వామి వారిని గ్రామ గౌడ కులస్తులందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, మహిళలు,గౌడ కుల పెద్దలు, అశేషంగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు ప్రయత్నం?

**అవుసలికుంట పరిధిలోని కుంట శిఖం ఆక్రమణ**

**ఎస్సీలకు కేటాయించిన భూమి ఆక్రమణకు ప్రయత్నం**

**పదులకొద్ది రైతులు పోకుండా గోతులు తొవ్వడం**

**ఇదేమని ప్రశ్నించిన రైతులను మాజీ వార్డ్ మెంబర్ ని అని బెదిరింపు**

**అధికారులు ఎవ్వరు నన్ను ఏమి చేయలేరని రైతులకు బెదిరింపు**

**చెరువు నీటిని అక్రమంగా తోడడం అడిగినవారికి బెదిరింపులు**

**గతంలో ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతులు**

**సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర):**



సూర్యాపేటజిల్లా జాజిరెడ్డిగూడెం మండలపరిధిలోనితిమ్మాపురం గ్రామంలో ఔసలికుంట శిఖము భూమిని ఆక్రమించి అదేవిధంగా దానిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి ఎస్సీలకు కేటాయించినటువంటి భూమి ని కబ్జా చేసుకుని అక్కడి నుండి రైతులను తమ పొలాలకు పోనీయ కుండా బెదిరింపులు చేస్తున్నటువంటి వైనం మాజీ వార్డ్ మెంబర్ రైతుల ను బెదిరించడం జరుగుతుందని ఆవే దన వ్యక్తం చేస్తున్నటువంటి రైతులు. అక్రమంగా కుంట నుండి నీటిని తన పొలానికి తోడుకోవడంతో భూగర్భ జాలు అడుగంటుతున్నాయని చుట్టు పక్కల ఉన్న రైతులు గతంలో కలెక్టర్‌కి ప్రజావాణిలో విన్నవించడం జరిగిం ది. అవేవీ పట్టించుకోకుండా నీటిని అక్రమంగా తన పొలానికి తోడుకోవ డం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి విద్యుత్ అధికారులను కూడా సంప్రదించిన ఎవరు పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ కు కూడా సమాచారం ఇవ్వడం జరిగింది, ప్రభుత్వానికి సంబంధించిన భూమి నుండి రైతులు గత 100 సంవత్సరం నుంచి నడుస్తున్నారు. అవేమీ పట్టించుకోకుండా రైతులు పోకుండా తన మోటారు చెరువులో ఉంచి నీటి ని పంపించేసి మధ్యలోపైపులు పగులుతయాన్ని గోతులు తోవడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా రైతులు రాకపోకలు తన పొలాలని సాగు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంద సంవ త్సరాల నుంచి చెరువు శిఖం నుండి వెళ్తున్న రైతులు పోకుండా చేయడంతో పలు మార్లు చెప్పిన అదేమి పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించితక్షణంచర్యలు తీసుకొని భూగర్భజలాలు అడుగంటకుండా కుంటలో మోటార్ తీసివేయాలని, అదేవిధంగా దానికి ఆనుకొని ఉన్న "ఏనే" భూమిలో కడిలు పాతడం జరిగింది. ఏనే భూమిని ఆక్రమణ గురి కాకుండా చూడాలని రైతులకు బాట కల్పించాలని కోరుతున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం

**చిట్యాల మే 31(విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిస్థాయిలో విజయవంతమైంది. రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడంతో, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ, జిల్లా కాంగ్రెస్ నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు బాంధవులైన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు రైతులు, నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశం, ఉప సర్పంచ్ మిర్యాల మహేందర్, మార్కెట్ డైరెక్టర్ దుబ్బాక అరుణ వెంకటరెడ్డి, నాయకులు దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, వడ్డగాని నరసింహ, శిరగోని కృష్ణయ్య, రాపోలు ప్రసాద్‌తో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్థాన్ డెవలప్మెంట్ కమిటీ పోస్టర్ ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం, మే 31 విజన్ ఆంధ్ర**



సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలోఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు కోసం జూన్ 7న శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సమావేశానికి గ్రామ ప్రజలందరూ హాజరై గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, రాపర్తి సురేష్ గౌడ్, పబ్బు మాధవులు, వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, పట్నం బాలకృష్ణ, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, చింతల శైలజ సత్యనారాయణ, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, కాంగ్రెస్ నాయకులు కొండ నవీన్ గౌడ్, ఎండి రహీం షరీఫ్, రాచకొండ రమేష్, భూపని బలరాం, సీపీఐ నాయకులు సూరపల్లి లల్లీ, మారగొని శంకర్, బానోతు కిరణ్, మహ్మద్ అర్షద్, రిపోర్టర్ సింగం కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**నూతనకల్, మే 31 (విజన్ ఆంధ్ర )**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి (1999-2000 బ్యాచ్) విద్యనభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని (సిల్వర్ జూబ్లీ వేడుకలను) ఆదివారం ఐ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి గత స్మృతులను గుర్తు చేసుకొని అనురాగము ఆప్యాయతలను పంచుకున్నారు. డీజే పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం అలనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్, కేశబోయిన మల్లయ్య, ఇమ్మారెడ్డి దయాకర్ రెడ్డి, భీమిడి సుభాష్ రెడ్డి, పొన్నం మురళి, కట్ట వీరేష్, బొడ్డుపల్లి ముత్తయ్య, మహేశ్వరం మాణిక్యం,మేడిపల్లి అశోక్, నేనయ్య, భూపాల్ రెడ్డి, రవి,పెంటయ్య, సుధాకర్, మధుసూదన్ రెడ్డి,షాహినా సుల్తానా, సంధ్య, జ్యోతి, కవిత, ఉమా, రేణుక, సమత, సృజన తదితరులు పాల్గొన్నారు.

## కార్ డ్రైవర్లకు అండగా కాంగ్రెస్ పార్టీ

### రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి..

**సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర):**



కార్ డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఇటీవల ప్రమాదంలో చనిపోయిన నవిలె మహేష్ కుటుంబానికి డ్రైవర్ ల యూనియన్ అందించిన లక్ష, 40 వేల రూపాయలు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి 10,000, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫారూఖ్ 5,000, ముదిరెడ్డి రమణారెడ్డి 2,000, మొత్తం 1,57,000 రూపాయల ను మృతుడి కుటుంబానికి అందజేసి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైవర్ల అందరూ గ్రూప్ ఇన్సూరెన్స్, జీవిత బీమా వంటి సంస్థల్లో ఇన్సూరెన్స్ లు కలిగి ఉంటే కుటుంబానికి భరోసాగా ప్రమాద భీమా వర్తిస్తుందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్ లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి నేరెళ్ల మధు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్,తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్, సర్పంచ్ భూక్యా రాజు, సూర్యాపేట,నకిరేకల్, హయత్ నగర్, విజయవాడ, ఫోర్ వీలర్స్ కారు డ్రైవర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**సంస్థాన్ నారాయణపురం,మే 31 విజన్ ఆంధ్ర:**



నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005--06 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత సహ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు ఒకేచోట కలుసుకోవడంతో పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో 2005--06 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు, విద్యార్థినులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ విద్యార్థి దశలోని అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉద్యోగులు, వ్యాపార వేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక సేవకులుగా ఎదిగి సమాజానికి సేవలు అందిస్తుండటం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మిత్రులంతా తమ తమ జీవితాల్లో సాధించిన విజయాలను పంచుకోవడం ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... తోటి స్నేహితులందరికీ అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని, పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవిస్తూ, తమ భవిష్యత్తును మరింత ఘనంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**పెన్ పహాడ్, మే 31 (విజన్ ఆంధ్ర):**



"పేదల సొంతింటి కల నెరవేరడం అత్యంత సంతోషదాయకం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడమే మా లక్ష్యం" అని గాజుల మల్కాపురం సర్పంచ్ నాతాల వెంకట్రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ సొంటి ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో జానిబి (టైలర్), ముజాహిద్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ముస్లిం సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించి లబ్ధిదారులు నూతన గృహంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా వేడుకకు విచ్చేసిన సర్పంచ్ నాతాల వెంకట్రామ్ రెడ్డి, ఉపసర్పంచ్ సొంటి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, నాయకులు మామిడి వెంకన్నలు మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన జానిబి, ముజాహిద్‌లు నేడు సొంత ఇట్లోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, పేదల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం నూతన గృహసభ్యులు ప్రజాప్రతినిధులను, నాయకులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి తమ సంతోషాన్ని, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. ఈ శుభకార్యంలో బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహస్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అన్నప్రసాదం

**నార్కట్ పల్లి, మే 30(విజన్ ఆంధ్ర):** మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు దేవస్థానం అర్చకులు ఉత్తరపెల్లి అనంత చార్యులు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి మహా నైవేద్యం మంగళ హారతి తదుపరి స్వామివారి నైవేద్యం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అన్న ప్రసాద కార్యాలయం నిర్మాణ దాతలు ప్రారంభకులు: శ్రీమతి గడగోజు యాదమ్మ - శంకరయ్య లు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమంలో తాడోజు జగదీష్ కుమార్‌ధర్మపత్ని లావణ్య. రేపాల శివ శంకర్ ధర్మపత్ని చైతన్య. శ్రీరామోజు నాగాచారి.భాస్కర్ సమత, భక్తులు



అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అన్న ప్రసాద కార్యక మం ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి మాట్లాడుతూ స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ఉభయ దాతలు అందరికీ అన్న ప్రసాదం కార్యక్రమం పక్షాన అభినందనలు తెలియజేశారు. ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులందరికీ ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా మనసారా ఆ స్వామి వారిని కోరినట్లు తెలిపారు.

## ఏఎన్ఎం పోస్ట్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కేతేపల్లి, మే 31 (విజన్ ఆంధ్ర)**

కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ ఆదర్శ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో కొచ్చెర్ల బిక్షయ్య తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు ఏఎన్ఎం ధ్రువపత్రం కలిగి ఉన్న 18 నుంచి 44 ఏళ్ల వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల సడ లింపు, దివ్యాంగులకు పదేళ్ల వయసు సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. కేతేపల్లి మండల స్థానికులు మాత్రమే అవకాశం కలదు...ఆసక్తి, అర్హత కలిగిన వారు తేదీ: జూన్ 3వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు మండలం లోని ఎంఆర్సి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# మూడు దశాబ్దాల సేవలకు వీడ్కోలు

## ఉపాధ్యాయుడు వి.ఎల్.ఎన్. చారికి ఘన సన్మానం

**నడిగూడెం, మే 31 ( విజన్ ఆంధ్ర ):**



స్థానిక శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం)గా సేవలందించిన వంగాల లక్ష్మీ నరసింహ చారి (వి.ఎల్.ఎన్. చారి) ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆయనను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కోదాడ డివిజన్ జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు ఎం. శివరామయ్య, జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చారి సేవలు మరువలేనివని అన్నారు.పేద విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడంలో ఆయన పాత్ర విశేషమని, నిజాయితీ, చిత్తశుద్ధి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. యుటిఎఫ్ సంఘ బాధ్యుడిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు.ఆయన వద్ద విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు నేడు ఉన్నత పదవుల్లో ఉన్నారని గుర్తు చేశారు.సన్మాన గ్రహీత వి.ఎల్.ఎన్. చారి మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంఘ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తన అనుభవం, సూచనలు, సలహాలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో పంచుకుంటానని చెప్పారు. విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయునికి నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు కూడా చారిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, అంజయ్య, సనత్ కుమార్, నాగేశ్వరరావు, అంజి, జనార్ధన్, వేనేపల్లి నాగేశ్వరరావు, సురేష్, కృష్ణయ్య, శ్రీనివాసచారి, ఓంకారయ్య, ఓంకారం, నక్క శ్రీనివాస్, తోడేటి బాబు, శ్రీధర్, పందిరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నడిగూడెం, మే 31 ( విజన్ ఆంధ్ర ):**



స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థినుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రారంభమైన అనంతరం తొలి బ్యాచ్‌కు చెందిన విద్యార్థినులు కావడం విశేషం.సుమారు 20 సంవత్స రాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థినులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పరస్పరం యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు పందిరి సుజాత, చంద్రశేఖర్, అప్పిరెడ్డి, నాగలక్ష్మి, సాజిదా, షహనాజ్, నాగేశ్వం రావు, భాగ్యరేఖ, కరుణ, చంద్రకళలను పట్టు శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు, తాము బోధించిన విద్యతో శిష్యులు ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి సేవ చేసేస్థితిలో ఉండటం ఆనందంగా ఉందన్నారు. జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను మరిచిపోకుండా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినులు గీత, అనూష, సాయి ప్రశాంతి, కిరణ్మయి, స్రవంతి, రజని తదితరులు పాల్గొన్నారు.

# ద్వి చక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

**నార్కట్ పల్లి, మే 30 (విజన్ ఆంధ్ర):**



పట్టణంలో నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్డు పై తిరుగుతున్న వాహనాలపై నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై సంచరిస్తున్న 11 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు నార్కట్ పల్లి ఎస్ ఐ విష్ణు మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విష్ణుమూర్తి మాట్లాడుతూ సీజ్ చేసిన వాహన సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలు తమ వాహనాలకు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటువంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీ లలో ఏ ఎస్ ఐ అంజనేయులు, కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

# మాదాసు వరమ్మ కుటుంబానికి అండగా ఎన్ఆర్ఐ రవి

**అనంతగిరి,మే 31(విజన్ ఆంధ్ర):**



అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మాదాసు వరమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబానికి ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి అండగా నిలిచారు. రవి ఆదేశాలతో గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు.కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం మానవత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని రవి తెలిపినట్లుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామకోటయ్య, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి జూన్ 1 విజన్ ఆంధ్ర:**



మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో శ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మల్లికార్జున స్వామి కేతమ్మ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవంలో మాజీ సర్పంచులు బండి కృష్ణ గౌడ్, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, అందెల హరీష్ యాదవ్, గ్రామ యాదవ సంఘం నాయకులు పావిరాల మహేందర్, మాజీ ఉపసర్పంచ్ ఉడతల సాయిరాం యాదవ్, నాయకుడు బుర్ర రమేష్ రెడ్డి యాదవ సంఘం నాయకులు బోయిన రాజు, పావిరాల మల్లేష్, శెట్టి శివాజీ, ఉడతల వాసుదేవ్, పావిరాల శ్రీశైలం, మాకోలు బాలయ్య, పట్నం గణేష్, బోయిన లింగం, మాకోలు రాజశేఖర్, పట్నం శ్రీనివాస్, కనుముని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వ్యవసాయ కార్మికులు

## ములకలపల్లి రాములు

**అనంతగిరి, మే 31 (విజన్ ఆంధ్ర):**



సమాజంలో నూటికి 80 శాతం ఉన్న వ్యవసాయ కార్మికులు చేతినిండా పనులు లేక వ్యవసాయంలో యాంత్రికను పెరిగిన తర్వాత కూలీలకు పనులు లేక దుబ్బరమైన జీవితం గడుపుతున్నారని ఆయన అన్నారు ఆదివారం అమీనాబాద్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మూడవ మహాసభ గోపతి గోపయ్య అధ్యక్షతన జరిగింది ఈ మహా సభకు ముఖ్య అతిధి హాజరై రాములు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ సర్కార్ ఆ చట్టాన్ని రద్దుచేసి జీవి రాంజీ పేరుతో పేరుతో ఒక నూతన పథకాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు కొత్త పథకం వల్ల వ్యవసాయ కార్మికుల వలసలు పెరుగుతున్నాయని భవిష్యత్తులో ఈ పథకాలలో అయితే ఆకలి చాలు గురికాక తప్పదని ఆయన గుర్తు చేశారు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించి జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు రాష్ట్రం అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు చేస్తానని అధికారులకు వచ్చి వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు మహిళలకు 2500 రూపాయలు పెన్షన్ 2016, 4016లకు పెంచుతాను అన్న మాట నీటిమట్టలు అని ఆయన విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క మహాసభ లో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, రైతు సంఘం నాయకులు జుట్టు కొండ వీరయ్య, సాదే కోటేశ్వరరావు, గోపతి బిక్షమయ్య, వెంకటయ్య, కొండమడుగుల వెంకటేశ్వర్లు, అమీనాబాద్ గ్రామ ఉపసర్పంచ్ గోపతి కవిత, వార్డ్ మెంబర్ కొండమడుగుల విజయ, వెంపటి శ్రీను, మల్లెపల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు సవానంతరం 12 మందితో అనంతగిరి మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# చదరంగంపై ఆసక్తిని పెంచుకొని ఉన్నతంగా రాణించాలి..

**సూర్యాపేట, మే 31 (విజన్ ఆంధ్ర)**



చదరంగంపై ఆసక్తిని పెంచుకొని ఉన్నతంగా రాణించాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గందూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తితిదే కళ్యాణ మండలంలో ఆదివారం జరిగిన ఉమ్మడి నల్గొండ స్థాయి అండర్ 9,15, బాల, బాలికల చెస్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. చెస్ క్రీడలు మానసిక ధారుడ్య ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను త్వరలో హైదరాబాదులో జరిగే చెస్ క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా సిసి ఎస్ ఎస్ ఐ అనిల్ రెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి కుమార్, కోచ్ కొండా నరసింహారావు, ఆర్బిటర్ ఖాసిం, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బ్యాడ్మింటన్‌లో యువత సత్తా

## అండర్-19, సీనియర్ పోటీల్లో ప్రతిభావంతులకు ఘన సత్కారం

## కోదాడలో జిల్లా స్థాయి టోర్నీ విజయవంతం

## విజేతలకు బహుమతులు అందజేసిన డాక్టర్ ఏటుకూరి రామారావు

**కోదాడ, మే 31(విజన్ ఆంధ్ర):**

పట్టుదల, క్రమశిక్షణతో సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించవచ్చని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఈఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా స్థాయి అండర్-19, సీనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. అనంతరం డాక్టర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులకు కూడా మెరుగైన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. యువ క్రీడాకారులు విజయాలతో సంతృప్తి చెందకుండామరింత ఉన్నత లక్ష్యాలతో ముం దుకు సాగాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పోటీల్లో జె. గౌతమ్ (హుజూర్‌నగర్), కె. ఉత్తేజ్ (సూర్యాపేట), కె. అవినాష్ (హుజూర్‌నగర్), డి. రవీందర్ (కోదాడ), కె. నైనిక రెడ్డి (సూర్యాపేట), ఎ. సంతోష్ (కోదాడ), ఎండీ మహమ్మద్ క్వాహి, ఎండీ మహమ్మద్ విజేతలుగా నిలిచి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి తోట రంగారావు, కోచ్‌లు పప్పు, లల్లు, టిల్లు, క్రీడాకారులు, క్రీడా భిమానులు తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి వారి క్రీడా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# ఘనంగా సుదర్శన హోమం

**నార్కట్ పల్లి, మే 30(విజన్ ఆంధ్ర):**



పట్టణకేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో సుదర్శన హోమం ను ఆలయ పాలకమండలి చైర్మన్ దోసపాటి ప్రసాద్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఆదివారం పున్నమి తిథిని పునస్కరించుకొని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో పాలక మండలి, అర్చకులు సుదర్శన హోమం ను ఏర్పాటు చేశారు. ఈ హోమంలో పట్టణానికి చెందిన రేపాల శివశంకర్ దంపతులు, దోసపాటి ప్రసాద్ దంపతులు, గంధం భాస్కర్ దంపతులు పాల్గొని సుదర్శన హోమం ను ఘనంగా జరుపుకున్నారు. హోమం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండ ధర్మకర్తలు ఐతరాజు రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్ పల్లి, మే 30(విజన్ ఆంధ్ర):**

నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ తిరుమూర్తి మనోజ్ కుమార్,బిఆర్ఎస్ యువజన నాయకుడు పుల్లెంల వెంకట్ గౌడ్, ఐతరాజురాజేష్, పాల్గొన్నారు.

# గుండాల అభివృద్ధి కోసం బీజేపీ పాదయాత్ర

## పాలకుర్తి సోమేశ్వరుడి ఆలయం వరకు నాయకుల పాదయాత్ర

**గుండాల, మే 31(విజన్ ఆంధ్ర) :**

గుండాల మండల అభివృద్ధి కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ పాదయాత్ర నిర్వహించారు. గుండాల మండల కేంద్రం నుండి పాలకుర్తి సోమేశ్వర ఆలయం వరకు చేపట్టిన ఈ పాదయాత్రను యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండలం ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనేక రహదారులు పూర్తిగా దెబ్బతిన్నా యని, చిన్న వర్షం పడినా రాకపోకలు స్తంభించే పరిస్థితి నెలకొంద న్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎమ్మెల్యేలు ఎంపీలు వచ్చినా ఈ ప్రాంతానికి సరైన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గుండాల నుండి తుర్కలశాపురం, వస్తాకొండూరు వెళ్లే రహదారిలో ఉన్న కల్వర్టులు, గుండాల నూనెగూడెం గంగాపురం మార్గంలోని కల్వర్టులను పెద్ద బ్రిడ్జిలుగా నిర్మించాలని డిమాండ్ చేశారు. గుండాల గంగాపురం మీదుగా జనగాం వెళ్లే రహదారిని వెడల్పు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా మార్చాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని ఆరోపించిన ఆయన, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో



పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలకుర్తి సోమేశ్వరుడి ఆశీస్సులతో జ్ఞానోదయం కలిగి గుండాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల ఇన్‌చార్జి గుజ్జ సోమనర్సయ్య, అచ్చయ్య, కృష్ణ, మల్లారెడ్డి, పింగళి విజయభాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, సోమ్రాజ్, సురేష్, సాయి తేజ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామ స్వామి కళ్యాణ మండప నిర్మాణానికి రూ.20,116 విరాళం

**నడిగూడెం, మే 31 ( విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రం లోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానానికి అనుబంధంగా రామ్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం కోసం గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు--సావిత్రమ్మ జ్ఞాపకార్థం, వారి మనుమడు సీఐ పల్లపు గోపాలరావు, ప్రేమజ్యోతి దంపతులు రూ. 20,116లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు కొండా వెంకట సత్యనారాయణ, వందనపు సూర్యప్రకాశరావు, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, బోనగిరి ఉపేందర్, వందనపు మోహన్ తదితరులు దాతలను అభినందించి, వారి సేవాభావాన్ని కొనియాడారు.




